1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

సంపుటి : 5
సంచిక : 3
పుటలు : 52
రు. 20 లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

మే 2019

అతి సామాన్య స్థితి నుంచి స్వయంకృషితో ఎదిగి అత్యున్నత స్థాయికి చేరిన జీవితం ఆయనది. ఆయన నిత్య శ్రామికుడు. కఠిన శిల నుండి పుట్టి ఎదిగిన మహావృక్షం ఎస్.పి.వై. రెడ్డి. కొన్నివేల కుటుంబాలకు జీవనాన్నిచ్చాడు. తానుగా కలలు గనడంతో పాటు, వాటిని నిజాలు చెయ్యడం కోసం పట్టుదలతో, అంకితమై చేసిన కృషి ఫలితంగానే ఒక పారిశ్రామిక వేత్తగా, వరుసగా మూడుసార్లు లోక్‌సభ సభ్యుడిగా, అనేక సంస్థలకు అండదండల నందించిన మహోన్నతుడుగా తెలుగువారి చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ చరిత్రలో తన స్థానాన్ని పదిలపరచుకొన్న ఎస్.పి.వై.రెడ్డి ఏప్రిల్ 30న కనుమరుగయ్యారు.





bharati

ఒకే దేశం– ఒకే లిపి

**ఐఐటి మద్రాసువారి విచిత్ర ప్రయత్నం**

లిపుల వైవిధ్యం భాషల, సంస్కృతుల వైవిధ్యానికి ప్రతీక. ఏకీకృత లిపి అనేది–బైట నుండి తెచ్చిన ఒక పరాయి సాంస్కృతిక చిహ్నాన్ని ప్రాంతీయ లిపులపై రుద్దడం. ఇది అనవసరం, పైగా దీనివలన జరిగే మేలుకన్నా కీడు ఎక్కువ.




ఉక్రెయిన్‌లో 2017లో వచ్చిన చట్టం ప్రకారం భాష అన్ని స్థాయిలలో విద్యామాధ్యమంగా ఉండాలి. ప్రాంతీయంగా ఇతర భాషల మూల వాసులకు, వారివారి మాతృభాషలో ప్రీ స్కూల్, ప్రాథమిక తరగతుల్లో విద్యను అభ్యసించేలా చర్యలను తీసుకునే వెసులుబాటును ఇచ్చింది.

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...

◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...

◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి




**మే 2019**

## రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట –రచనను ఏ రూపంలోనైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి *editorammanudi@gmail.com* కు పంపాలి. కొరియర్ / రిజిస్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ-మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. రచన స్వంతమేనని, ఇతర పత్రికలకుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ పంపాలి. ముందుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించ లేము.

వలగూడు (ఇంటర్నెట్)లో *www.ammanudi.org* చూడండి.

## లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| **ముఖచిత్రం :** | ఉక్రెయిన్‌లో భాషా రాజకీయాలు | **రహ్మానుద్దీన్ షేక్** | **05** |
| **సంపాదక హృదయం:** | 'నడుస్తున్న చరిత్ర'ను ఆదుకొన్న...ఎస్.పి.వై.రెడ్డి | | **07** |
| **లిపి :** | భారతి లిపి : ఐఐటి మద్రాసు... | **రహ్మానుద్దీన్ షేక్** | **09** |
| **బోధనా మాధ్యమం :** | ఆంగ్లారాధన అనర్థదాయకం | **వెన్నెలకంటి రామారావు** | **11** |
| **ముందడుగు :** | ప్రాచీన తెలుగు విశిష్ట... | | **15** |
| **సాహిత్యరంగం :** | తెలుగువాళ్ల తమిళ నవలలు... | **మధురాంతకం నరేంద్ర** | **17** |
| **మాటామంతీ :** | జోళదరాశి(గుత్తి)చంద్రశేఖరరెడ్డితో.. | **అడపాల సుబ్బారెడ్డి** | **20** |
| **భాష సంస్కృతి :** | తలోదారిలో సాహిత్యం... | **.డా॥పి. శివరామకృష్ణ (శక్తి)** | **27** |
| **సాహిత్యం :** | శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారి షష్టిపూర్తి... | **ఇంద్రగంటి...** | **30** |
| **బుద్ధ పూర్ణిమ మే 18 :** | మూడు అక్రియా వాదాలు... | **డి.చంద్రశేఖర్** | **33** |
| **బుద్ధ పూర్ణిమ మే 18 :** | కపిలవస్తు నగరానికి... | **డా॥ఈమని శివనాగిరెడ్డి** | **35** |
| **ఆవేదన :** | ఓ తెలుగూ...నీ వెక్కడ | **రావి కొండలరావు** | **40** |
| **పిట్టచూపు :** | రైతులు ఈదేశ పౌరులు కారా ? | **చలసాని నరేంద్ర** | **42** |
| **పరుల పాలన :** | పరుల పాలనలో తెలుగువారి దుస్థితి... | **ఎస్.ఆర్.పృథ్వి** | **44** |
| **పెద్దోరి తీపిగురుతులు :** | వితాల వాసుదేవ దీక్షితులు.... | **సన్నిధానం నరసింహశర్మ** | **46** |
| **పుస్తక సమీక్ష :** | క్రాంతదర్శి : కందుకూరి | **ఎమ్.వి.శాస్త్రి** | **48** |
| **పొరుగు తెలుగు :** | కన్నడ తోటలో విరిసిన... | **రంగనాథ రామచంద్రరావు** | **49** |
| **భాషోద్యమ కథానిక :** | | | |
| | పేరుబలం | **ఆచార్య కొలకలూరి ఇనాక్** | **38** |
| **కవితలు :** | | | |
| | ఎప్పటిలాగే | **డా॥ ఎన్ గోపి** | **41** |
| | వలస | **గుర్రాల రమణయ్య** | **45** |


రేఖాచిత్రాలు: **పావులూరి చిదంబరేశ్వరరావు**

వ్యంగ్యచిత్రాలు: **సరసి** కంప్యూటరీకరణ : **లంకె జనార్దన్**

**'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలు కొందరు వాట్సప్ (WhatsAp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు పరిశీలించము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులోగాని, లేదా editorammanudi @gmail. com కు పంపించండి. - సంపాదకుడు**


రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:

సంపాదకుడు: **అమ్మనుడి**, జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ-520004.

కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com



రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

సంపాదక హృదయం

# 'నడుస్తున్న చరిత్ర'ను ఆదుకొన్న ఎస్.పి.వై.రెడ్డిగారు



రాత్రి 10.30కు మిత్రుడు శ్రీ బి.ఎస్.రాములు ఫోన్ చేసి 'ఎస్.పి.వై. రెడ్డిగారు చనిపోయారట, టీవీలో వార్త వస్తున్నది' అని చెప్పారు. నేను ఏదో కుదుపుకు లోనవుతున్నట్లు అనిపించింది.

1995 నాటి నుంచీ స్నేహం. 1993 డిసెంబరులో నడుస్తున్న చరిత్ర మొదటి సంచికను వెలువరించినా, ఆ తర్వాత అది ఆటుపోటుల్ని తట్టుకొని 2013 అక్టోబరు వరకూ కొనసాగుతుందని, ఒక చరిత్రను సృష్టిస్తుందనీ నేనెన్నడూ ఊహించలేదు. మిత్రుడు నౌరోజీరెడ్డిని తోడు తీసుకొని 'నంది పైపుల కంపెనీ' ప్రకటనలకోసం ఎస్.పి.వై.రెడ్డిగారిని నంద్యాలలో కలవడంతో మొదలైన స్నేహం ఇరవయ్యేళ్లపాటు నడుస్తుందని నేను అనుకోలేదు. తొలిసారి కలిసినపుడు నన్ను ఎస్.పి.వై.కి పరిచయం చేస్తూనే 1975లో ఎమెర్జెన్సీ చీకటి అధ్యాయం నాటి సంగతులనూ, నేను నిర్వహించిన పాత్రనూ నౌరోజీ ఆయనతో చెప్పారు. వైద్యుడుగా నా గురించి చెప్పి, ఇదిగో ఇప్పుడు ఈ పత్రికను పెట్టి, కష్టాల్లో పడ్డాడనీ మీ వంటి పారిశ్రామిక వేత్తలు ప్రకటనలు ఇచ్చి అండగా నిలబడాలనీ నౌరోజీ అనేశారు. అప్పుడాయన నా వంక చిరునవ్వుతో చూసిన చూపు నా కెందుకో కొంత శక్తి నిచ్చింది. అప్పటికి ఆయన ఒకసారి ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసి వున్నారు. రాజకీయాల్లో కొనసాగాలా వద్దా అనే ఆలోచన ఆయనలో బాగా సాగుతూ ఉంది. ఈ సమాజానికేదైనా చేయాలనే తపన వారిలో ఉంది. అప్పటికే కొన్ని కార్యక్రమాల్ని స్థానికంగా చేపట్టారు. ఆ రోజున ఇంటికి భోజనానికి తీసుకువెళ్లారు. మితభాషి అయినా, క్లుప్తంగా ఆయన మాటల్లో భావాలు బయట పడుతూనే ఉన్నాయి. 'నెలకోసారి రా అన్నా', 'ప్రకటన' తీసుకొన్నట్లూ ఉంటుంది. సామాజిక అంశాలు, రాజకీయాలు మాట్లాడుకొంటూ ఉందాం అన్నారు. నెలనెలా కాకపోయినా తరచుగా ఆయనను కలవడం సాగింది. నేను ఆయన్ను కలువడానికి వెళ్లే ముందు ఆయనకు ఫోన్ చెయ్యడం, వెళ్లిన

రహ్మానుద్దీన్ షేక్
94930 35658

# భారతి లిపి : ఐఐటి మద్రాసు వారి విచిత్ర ప్రయత్నం







**ఐఐటి** మద్రాసులోని శ్రీనివాస చక్రవర్తి అనే వ్యక్తి ఒకే దేశం, ఒకే లిపి అన్న నినాదంతో భారతి అనే లిపిని కనిపెట్టాడు. భారతదేశ భాషలన్నింటికీ ఏకీకృత లిపిని అందివ్వడం వీరి లక్ష్యం. లిపి అనేది భాషకు వెన్నుదన్ను. లిపిలో భాష భావన ఇమిడి ఉంటుంది. ఆ భూభాగపు లక్షణాలు లిపిలో ప్రతిబింబిస్తాయి. తెలుగు లిపి వందల ఏళ్ళుగా మెరుగుపడుతూ ప్రస్తుత స్థితికి చేరింది. మనిషి చేసే శబ్దాలు భాష అయితే, ఆ భాషకు అక్షర రూపం లిపి. తెలుగు లిపికి ఉన్న విశిష్టత, మిగతా భారతీయ భాషలతో పోల్చుకుంటే, మన వాడకంలో ఉన్న అన్ని శబ్దాలకు అక్షరాలు కలిగి ఉండటం. వాటిని పూర్తి స్థాయిలో మనం ఉపయోగించడం లేదు, అది వేరే విషయం.

తిరుమల రామచంద్రాచార్య మన లిపి పుట్టు పూర్వోత్తరాలు పుస్తకంలో తెలుగు లిపి పరిణామక్రమాన్ని ముఖ్యంగా చర్చిస్తూ మానవభాషల లిపుల ఆవిర్భావాన్ని గురించి చర్చిస్తారు. లిపుల **వైవిధ్యం భాషల, సంస్కృతుల వైవిధ్యానికి ప్రతీక. ఏకీకృత లిపి అనేది బయట నుండి తెచ్చిన ఒక పరాయి సాంస్కృతిక చిహ్నాన్ని ప్రాంతీయ లిపులపై రుద్దడం. ఇది అనవసరం, పైగా దీనివలన జరిగే మేలు కన్నా చేటు ఎక్కువ.**

ఇక ఈ ఐఐటి మద్రాసులో రూపొందిన లిపిని గమనిస్తే, ఇది కేవలం అచ్చు లేదా కంప్యూటర్ ప్రధానంగా రూపొందిందే తప్ప, చేతివ్రాతలో ఈ లిపి అక్షరాలను మలచటం కష్టం. ఒక అక్షరం, ఇంకొక అక్షరానికి ఉన్న తేడాను చేతివ్రాత తగ్గిస్తుంది, ఆ తగ్గింపు రెండు అక్షరాలను దాదాపు ఒకటే విధంగా చూపిస్తే, అనర్థాలు వస్తాయి. అలాంటి సమస్య ఈ లిపిలో దాదాపు అన్ని గుణింతాలలో కనిపిస్తోంది. లిపిని కనిపెట్టాక, ఆ లిపి వాడుకను పరిశీలించాలి. అందుకు కాస్త కాలం పడుతుంది. అంత సమయం వెచ్చించకుండా, **ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి, ఒక అర్థం పర్థం లేని లిపిని తయారు చేసి, అక్కడితో ఆగకుండా ఆ లిపిలో భాష పనిముట్లని ఖర్చు చేసి, వాటి ఘనకార్యంగా ప్రకటించుకోవడం గమనించాలి.** ఇక్కడొక కథ చెప్పుకుందాం, పూర్వం చీకటి రాజ్యంలో తికమక రాజు ఉండేవాడట. అంతకు ముందు రాజ్యం చేస్తున్న రాజు, అతని సైన్యంతో యుద్ధానికి వెళ్ళి, అందరు విజ్ఞులను పోగొట్టుకొని వారందరిని యుద్ధంలో చంపుకున్నాడట.

రాజ్యంలో కేవలం మూర్ఖులే మిగిలారట. ఆ రాజు ఆత్మహత్య చేసుకుని మూర్ఖుడైన తన దాయాదికి ఆ రాజ్యాన్ని అప్పచెప్పి చనిపోయాడట. ఈ కొత్త తికమక రాజుకు రాజనీతిపై అస్సలు అవగాహన లేదు, అతని చుట్టూ చేరిన మూర్ఖ శిఖామణులు కలిసి రాగా చిత్ర విచిత్ర చట్టాలు రాజ్యంలో అమలు చేసాడట. ఏ వస్తువైనా వర్తకంలో ఒకే ధరకు అమ్మాలి, ఏ నేరానికైనా ఒకే శిక్ష అమలు పరచాలి, రాజ్యమంతటా ప్రజలు ఒకే రంగు దుస్తులు వేసుకోవాలి, అందరూ ఒకే భాష మాట్లాడాలి, ఒకే దైవాన్ని పూజించాలి వగైరా. ఇక ఆ దేశ పరిస్థితి ఏమై ఉంటుంది? మిగిలిన తెలివి వాళ్ళంతా రాజ్యాన్ని మెల్లగా వదిలి వెళ్ళిపోతారు. రాజ్యానికి వచ్చిన ఒక తెలివైన గురువుగారు తమ ఇద్దరు శిష్యుల్లో ఒకడు మూర్ఖరాజు సభలో మరణశిక్ష పొందబోతుండగా, చొరబడి ఆ శిక్షను రాజుకు అమలయ్యేలా చేస్తాడు. ఆ కథ సుఖాంతమవుతుంది. కథ నుండి అర్థమయినది ఏమిటంటే, వస్తువుల మధ్య ఉన్న వైవిధ్యాన్ని తన ఆలోచనకు మించిందనుకున్న రాజు, అతని మంత్రులు అన్ని వస్తువులను ఒక కాడుకి కట్టేస్తే సమస్య పరిష్కారమయిందనుకున్నారు. అన్ని నేరాలు పరిశీలించే ఓపిక లేక, అన్ని నేరాలకు ఒకే శిక్ష అన్నారు.ఇది భారతెందు హరిశ్చంద్ర రాసిన 'అంధేర్ నగరి, చౌపట్ రాజా'.

అలానే ఈ ఐఐటి మద్రాసు పెద్ద చేసిన పని ఏమిటంటే, భాషలు చాలా క్లిష్టమైనవి, వాటికి తగిన భాషా పనిముట్లు తయారు చేయడం అంతకన్నా కష్టమైన పని, దానికి బదులు నా ఆలోచనలకు,

వెన్నెలకంటి రామారావు
95503 67536

# ఆంగ్లారాధన అనర్థదాయకం!

## పరభాషలను ఎలా నేర్చుకోవాలన్నదే కీలక సమస్య

ప్రపంచ పర్యావరణ సంక్షుభిత సందర్భంలో భాష–పర్యావరణాల పరస్పరపూరక స్వభావాన్ని గుర్తించకుండా, 'ఎదగడానికి ఇంగ్లీషే రాచబాట' (సాక్షి ఏప్రిల్ 24) అనే వ్యాసంలో – ఇంగ్లీషు భాష సామాన్య ప్రజలందరి భాషగా మారి, దాని ద్వారా జాతీయ స్థాయి సంబంధాల్లోకి వెనకబడిన వర్గాలు రాగలిగితేనే ఎదుగగలరని కంచ ఐలయ్యగారు రాశారు. అందుకు ఇంగ్లీషు భాష ఎన్నికల అంశంగా తప్పక మారి తీరాలని ఆయన రాజకీయ పక్షాలను డిమాండ్ చేశారు... ఇంగ్లీషు భాష, నుడికారం, కార్పొరేట్, మార్కెటింగ్, ఉత్పత్తి 5 కార్యకలాపాలు, సాఫ్ట్‌వేర్ సాంకేతికతల వినియోగంలో ధ్వంసమవుతోందని ఆంగ్లభాషా శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో దళిత, బహుజన వర్గాలు ఏ ఆంగ్ల భాషను నేర్చుకోవాలని ఐలయ్య డిమాండ్ చేస్తున్నట్లు!...భారతీయ మాతృభాషలు ప్రధానంగా అణగారిన కులాలు, వృత్తుల ప్రజానీకానివే. అలాంటిది వారి సామాజికార్థిక స్థితితో, అభివృద్ధి క్రమంతో సంబంధం లేకుండా ఆంగ్లాన్ని నేర్చుకోవాలని ప్రోత్సహిస్తూ ఐలయ్యగారు పిలుపు ఇవ్వడం ఆ ప్రజలకు చెడుపు చేస్తుంది... భాష (ఇంగ్లీషు) నేర్చుకోవడం వల్ల బహుజన ప్రజానీకం వారంతట వారే అభివృద్ధి చెందుతారనే ఐలయ్య వాదన – ఆ ప్రజానీకాన్ని తప్పుదారి పట్టిస్తోంది. ఈనాడు ప్రపంచమంతా స్థానిక భాషలు, స్థానిక సంస్కృతుల పునరుద్ధరణలోనే అభివృద్ధి ఉందనే ఎరుకతో ఆ వైపుగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తించినట్లు లేదు.

'యుగ సంక్షోభం' (సామాజిక – ఆర్థిక, పర్యావరణ సంక్షోభాలు) లో కూరుకుపోయిన తరుణంలో అంతర్జాతీయ సమాజం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న జరుపుకునే మాతృభాషా దినోత్సవాన్ని ఈసారి అంతర్జాతీయ దేశీయ భాషల దినంగా జరుపుకోవడం విశేషం. పర్యావరణ పరిరక్షణలో దేశీయ భాషల అవసరాన్ని బలంగా గుర్తించింది. ప్రకృతి–సమాజాల మధ్య ఆదాన ప్రదాన క్రమానికి గండి పడి, అకస్మిక, పునరుద్ధరణకు వీలుకాని స్థితికి వాతావరణ మార్పులు చేరుకుంటున్న రూపంలో ముంచుకొస్తున్న పర్యావరణ ముప్పు నుంచి బయటపడాలంటే దేశీయ భాషలు 'మాధ్యమం' (మీడియం)గా, సాధనంగా ఉపకరిస్తాయన్న విషయం అంతర్జాతీయ సమాజానికి క్రమంగా అనుభూతమవుతోంది. ఈ నేపథ్యంలో ఈసారి మాతృభాషా దినోత్సవాన్ని 'దేశీయ భాషలతోనే అభివృద్ధి, శాంతిస్థాపన, సయోధ్య వంటివి సుసాధ్యం' అనే ఇతివృత్తంతో, భాష–పర్యావరణం మధ్యగల పరస్పర ఆధారితను, పరస్పర పూరకత్వాన్ని సాధించే లక్ష్యంతో జరుపుకున్నారు. వాతావరణ మార్పును వేగవంతం చేసి, మానవజాతి మనుగడను ప్రశ్నార్థకంగా మార్చే పర్యావరణ విధ్వంసాన్ని యుద్ధ ప్రాతిపదికపై అరికట్టడంకోసం మాతృభాషలనే కాకుండా, అంతకు మించి స్థానిక, మూలవాసీల భాషలను అనివార్యంగా పరిరక్షించుకోవలసిన తరుణమిదని ప్రపంచ మేధావులు, భాషా – పర్యావరణ నిపుణులు వివిధ అధ్యయనాలు, పరిశోధనల ద్వారా గత కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. జాతి, మత – కుల, ప్రాంత, జెండర్ తదితర అస్తిత్వాల అణచివేతలు, ఆధిపత్యాలు, అసమానతలు, వివక్షలతో సంబంధం లేకుండా మాతృభాషలు – స్థానిక భాషల పరిరక్షణ చేపట్టాలని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సమాజానికి పిలుపు నిచ్చింది. ఇలాంటి చారిత్రక సంక్షుభితకాలంలో పాలకులైనా, పాలిత ప్రజలు, పాలిత అస్తిత్వాలైనా (మత(కుల), జాతి, ప్రాంత, భాష తదితర) మాతృభాషలు, స్థానిక–మూల భాషల పరిరక్షణను ఉమ్మడిగా చేపట్టవలసి ఉంది. తద్వారా అందులో ఆ భాషల్లో నిక్షిప్తమైన స్థానిక విజ్ఞానాన్ని వినియోగించుకొని స్థానిక ప్రజలు, మూల వాసుల చొరవతో పర్యావరణ విధ్వంసాన్ని అరికట్టే అవకాశ ముంటుందని పర్యా వరణ శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రపంచ పర్యావరణ సంక్షుభిత సందర్భంలో భాష–పర్యావరణాల పరస్పర పూరక స్వభావాన్ని గుర్తించకుండా 'ఎదగడానికి ఇంగ్లీషే రాచబాట' అనే వ్యాసంలో ఇంగ్లీషు భాష ఎన్నికల అంశంగా మారితే తప్ప, సామాన్య ప్రజలందరి భాషగా ఇంగ్లీషు మారితేనే...వెనకబడిన వర్గాలు జాతీయ స్థాయి సంబంధాల్లోకి రాగలరని, అలా వారి ఎదుగుదల ఇంగ్లీషు ద్వారానే సాధ్యమవుతుందని కంచ ఐలయ్యగారు రాయడం దురదృష్టకరం.

ముడిసరుకులు, చౌక శ్రమశక్తి, సరుకుల మార్కెట్లు గల ప్రాంతాలను, రాజ్యాలను ఆంగ్లేయులు వలసలుగా మార్చుకున్నారు. వాటి నియంత్రణ కోసం వలసీకరణ ద్వారా తమను పోలిన ప్రపంచాన్ని సృష్టించుకొని అక్కడి స్థానిక నాగరికతల విధ్వంసానికి పాల్పడ్డారు. తమలాగే ఆలోచించే, ప్రవర్తించే, సంభాషించే, అనుభూతి పొందగలిగే కులీన సమూహాన్ని సృష్టించి వారి ద్వారా వలస పాలనను సమర్థంగా సాగించారు. ఆ క్రమంలో ఆంగ్లేయుల ఇంగ్లీషు భాషను, క్రైస్తవ మతాన్ని శక్తిమంతంగా వినియోగిస్తూ ప్రపంచవ్యాప్తంగా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం తెలిసిందే.

# 'ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం' ముందడుగు

*తెలుగుకు ప్రాచీన భాష హోదా ప్రభుత్వం వైపు నుండి లభించిన తర్వాత – కారణాలు ఏమి ఉన్నా, తర్వాత జరగాల్సిన పనులేవీ సాగకుండా నిలిచిపోయిన సంగతి తెలుగు ప్రజానీకాన్ని వ్యాకుల పరచుతున్నది. కేంద్రాన్ని మైసూరులోని భారతీయ భాషల సంస్థ ప్రాంగణంలోనే నెలకొల్పి పని సాగించనున్న సందర్భంలో – దానిని నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే స్థాపించాలనే బలమైన వత్తిడి రావడంతో ఆ ప్రయత్నం ఆగిపోయింది. కాని అప్పటి సమైక్య రాష్ట్రంలోనూ, ఆ తర్వాత రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత గడచిపోయిన అయిదేళ్ళలోనూ అదే పట్టని తనంతో పాలకులు వ్యవహరించడంతో కేంద్ర నిధులు మురిగిపోయే పరిస్థితుల్లో – ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని మైసూరులోనే కొలకొల్పి కొన్ని పనులు చేపట్టడం జరుగుతున్నది. ప్రాజెక్టు డైరెక్టరుగా ఆచార్య డి. మునిరత్నం నాయుడుగారిని ఇటీవల నియమించడంతో పనుల్లో కదలిక వచ్చింది. ఆ తర్వాత ఇప్పటి వరకు జరిగిన పురోగతిని గురించి 'అమ్మనుడి' పాఠకుల కోసం తెలియజేయాలని కోరగా, వచ్చిన నివేదికను క్రింద ప్రచురిస్తున్నాము – సంపాదకుడు.*

భారతీయ భాషాసంస్థ, మానసగంగోత్రి మైసూరువారు పత్రికా ప్రకటన ద్వారా ఔత్సాహికులైన అభ్యర్థుల నుంచి దరాఖాస్తులు ఆహ్వానించి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో పనిచేయడానికి ముగ్గురు సీనియర్ ఫెలోస్, నలుగురు అసోసియేట్ ఫెలోస్ ఒక ప్రాజెక్టు డైరెక్టర్, ఇద్దరు దిగువస్థాయి కార్యాలయ సిబ్బందిని నియమించడమైంది. 2018 నవంబర్ 28 తేదీన సదరు సిబ్బంది తమ విధులలో చేరారు. అప్పటి నుండి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం పనులను ప్రారంభించడమైంది.

### మార్గనిర్దేశక కార్యగోష్టి:

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం స్వల్ప వ్యవధిలోనే అంటే 2018 డిసెంబర్ 26 నుండి 28 వరకు మూడురోజులపాటు మైసూరులో భారతీయ భాషా సంస్థలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం 'మార్గనిర్దేశక కార్యగోష్టి' ఉభయ తెలుగు రాష్ట్రాల లోని, సరిహద్దు రాష్ట్రాలలోని 28మంది విషయనిపుణులను ఆహ్వానించి నిర్వహించడమైంది. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం తెలుగుభాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతులలో, చేపట్టవలసిన కార్యక్రమాలను, ప్రణాళికలను ఈ కార్యగోష్టిలో ప్రతిపాదించడమైంది. దీనికి సంబంధించిన ప్రతిని దీనితోపాటు జతచేయడమైంది. ఇందులో కేంద్రంలోని విద్యాత్మక సిబ్బంది ప్రాచీన తెలుగు భాషకు సంబంధించిన ఒక సంవత్సర వ్యవధితో ఏడుగురికి ఏడు ప్రాజెక్టులను అప్పగించడమైనది. ఆ మేరకు సదరు సిబ్బంది తమతమ ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది.

### మనసు ఫౌండేషన్ సందర్శన:

2019 జనవరి 12, 13 తేదీలలో శ్రీ రాయుడుగారు నెల్లూరు జిల్లా ఉదయగిరి సమీపంలోని వరికుంటపాడులో నిర్వహిస్తున్న మనసు ఫౌండేషన్ కార్యాలయాన్ని వారి ఆహ్వానం మేరకు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్య డి.మునిరత్నం నాయుడు, మైసూరు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య ఆర్వీయస్. సుందరం గారితో కలిసి సందర్శించడం జరిగింది. మనసు ఫౌండేషన్ సంస్థ శ్రీ రాయుడు గారు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సాహితీ సంస్థ. వారు తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతులకు సంబంధించిన ప్రాచీనకాలం నుండి ఇటీవలి కాలం వరకు వెలువడిన గ్రంథాలను సేకరించి డిజిటలైజ్ చేసి వారి వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. వారు ఇప్పటివరకు 50వేల పుస్తకాలను, ప్రాచీన తెలుగు పత్రికలకు సంబంధించి 15 లక్షల పుటలను స్కానింగ్ చేసి డిజిటలైజ్ చేశారు. వారు చేసిన కృషి చాలా విలువైనది. వారితో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యనయ కేంద్రం ఒప్పందం కుదుర్చుకొని ముఖ్యమైన సమాచారాన్నంతా కేంద్రం వెబ్‌సైట్‌లోకి తెచ్చుకుంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### హైదరాబాద్‌లో జాతీయ సదస్సు:

2019 జనవరి 28, 29 తేదీలలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం భాషాశాస్త్ర విభాగం, తెలుగు భాషా శాస్త్రజ్ఞుల వేదిక హైదరాబాద్ సంయుక్తంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా భారతీయ భాషా సంస్థ సంచాలకులు ఆచార్య డి. జి. రావు, ప్రాచీన భాషల శాఖాధిపతి ఆచార్య ఫెర్నాండేజ్ మరియు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి. మునిరత్నం నాయుడు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పరిశోధకులు, ఆచార్యులు మొత్తం 42 మంది పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నుండి డా. ఎన్. రాంబాబు, డా. కె. రమేశ్ అనే ఇద్దరు తమ పరిశోధన పత్రాలను సమర్పించడమైనది.

### వివిధ కార్యక్రమాలు:

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వెబ్‌సైట్‌ను రూపొందించడానికి అవసరమైన సమాచారాన్ని కేంద్రంలోని సిబ్బంది

మధురాంతకం నరేంద్ర
98662 43659

# తెలుగువాళ్ళ తమిళ నవలలు రెండు




**తాను** పుట్టిన వూరుపైన మక్కువ వుండడం మనిషికెంత సహజమో, అనేక కారణాల వల్ల అతను మరో ప్రాంతానికి వలస పోవడం గూడా అంతే సహజం. యే కుటుంబంగానీ అయిదు తరాల పాటూ వొకే వూరిలో వుండడం అసాధ్యమని మానవ పరిణామ శాస్త్రజ్ఞులు (ఆంథ్రపాలజిస్ట్స్) అంటారట!! రామాయణంలో రాముడు అడవికెళ్ళడం, మహాభారతంలో పాండవులు హస్థినాపురం నుంచీ వారణావతం పోవడం గూడా వలస వెళ్ళడమేగదా! జీవిక కోసం అనుకూలమైన ప్రదేశాన్ని వెతుక్కుంటూ వెళ్ళడం మానవ స్వభావం. 'వుద్యోగికి దూరభూమిలేదు' అంటుందో సామెత. జీవితానికి వుపనదిలా సాగే సాహిత్యంలో మానవుల వలసలను వస్తువులుగా తీసుకున్న రచనలు చాలానే వున్నాయి. జీవిక కోసం కాలిఫోర్నియాకు వలస వెళ్ళిన కుటుంబం గురించి జాన్ స్టెయిన్ బెక్ అనే అమెరికన్ రచయిత రాసిన "గ్రేప్స్ ఆఫ్ ది రాత్" పుస్తకానికి నోబులు బహుమతి వచ్చింది. అమెరికా వంటి దేశాల్లో వలసలు పోవడమన్నది చాలా సాధారణంగా జరిగే పని. అలా వలస పోవడం వల్ల వాళ్ళకు జరిగే మార్పు కేవలం భౌగోళికమైనదిగానే వుంటోంది. అదే భారతదేశంలో జరిగినప్పుడు వలసలు వెళ్ళిన వాళ్ళు కోల్పోయేది భాష, సంస్కృతి గూడా! యెనిమిది తొమ్మిది శతాబ్దాల క్రితం, ముస్లిములబారి నుంచీ తప్పించుకోవడం కోసం తెలుగు ప్రాంతం నుంచీ దక్షిణాదికి చేరుకున్న వాళ్ళు చాలామంది తమిళనాడులో, కన్యాకుమారికి వందమైళ్ళ దూరంలో, తూత్తుకుడి జిల్లాలో కుదురుకున్నారు. వాళ్ళల్లో నాయుళ్ళు, రెడ్లు, మాదిగలూ వున్నారు. నాయుళ్ళు కొందరు అక్కడే వొక గ్రామం కట్టుకున్నారు. ఆ వూరిలో పుట్టిన రచయిత వొకరు తెలుగు ప్రాంతాల నుంచీ వలస వెళ్ళిన ఆ గాథను రెండు నవలలుగా సాహిత్యీకరించాడు. ఆ నవలకు 1991 లోనే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది. యిప్పుడా రచయితకు 96 సంవత్సరాల వయస్సు. ఆ నవల పేరు "గోపల్లె జనాలు" ఆ రచయిత పేరు కి.రాజనారాయణన్.

1923 సెప్టెంబరు 16వ తేదీన తూత్తుకుడిజిల్లా, కోయిలు పట్టి తాలూకాలోని ఇడైచేవలో అనే పల్లెలో పుట్టిన రాయంగల శ్రీ కృష్ణరాజనారాయణ పెరుమాళ్ రామానుజం నాయకర్, చదువు కున్నది యెనిమిదవ తరగతి వరకు మాత్రమే. కి.రాజనారాయణన్ అనే పేరుతో ఆయన ఏడు కథా సంకలనాలు, నాలుగు నవలలు, మూడు వ్యాస సంకలనాలు రాశారు. మాండలిక భాషలో రచనలు చేసే కీ.రా.(కి.రాజనారాయణన్ 'కీరా'గా తమిళ సాహిత్యంలో ప్రసిద్ధులు. తమ మాండలిక నిఘంటువును గూడా తయారు చేశారు. పాండి చ్చేరి విశ్వవిద్యాలయంవాళ్ళు "ఫోక్ టేల్స్ డాక్యుమెంటేషన్ అండ్ సర్వే సెంటర్" కు కీరా గారిని సంచాలకుడుగా నియమించి గౌరవించి నారు. ఆయన అనేక తమిళ జానపద కథల్నీ, సాహిత్యాన్నీ సేకరిం చారు. యిప్పుడాయన పాండుచ్చేరిలోనే వుంటున్నారు.

తన వాళ్ళు తెలుగునాడు నుంచీ తూత్తుకుడి ప్రాంతం వరకూ వలసవెళ్ళిన గాథను కీరాగారు 'గోపల్లె', 'గోపల్లె జనాలు' అనే రెండు నవలలుగా రాశారు. 'గోపల్లె' తమిళంలో వచ్చిన తొలి మాండలిక నవల. దీన్ని హోసూరువాసి నంద్యాల నారాయణరెడ్డిగారు 2012లో తెలుగులోకి అనువాదం చేశారు. "గోపల్లె జనాలు" నవలను చిత్తూరు జిల్లా వాసి (మధురై విశ్వవిద్యాలయంలో తెలుగు ఆచార్యులుగా పనిచేసినవారు) ఆచార్య శ్రీపాద జయప్రకాష్ 2016లో తెలుగులో అనువాదం చేశారు. యీ రెండు పుస్తకాలనూ తెలుగు సాహిత్యాభిమాని చెన్నూరు ఆంజనేయరెడ్డిగారు 'ఆర్ట్స్ అండ్ లెటర్స్' అనే సంస్థ తరపున ప్రచురించారు. వీటికి జానపద సాహిత్యంపైన పరిశోధన చేసిన సగిలి సుధారాణిగారు ఆర్థికంగా, హార్దికంగా సహాయం చేశారు.

కీరాగారిది మౌఖిక ధోరణి. పల్లెటూళ్ళల్లో కథలు చెప్పే అమ్మమ్మల, నాన్నమ్మల కథన పద్ధతి. వొక జానపదుడు భుక్తాయాసం తీర్చుకుంటూ, తన ముందు కూర్చున్న వాళ్ళకు నెమ్మదిగా, ఆశక్తికరంగా కథ చెప్పినట్టుగా ఆయన నవలలు కొనసాగుతాయి. యెక్కడో మొదలై, తర్వాత రకరకాల పిట్ట కథల్ని చెబుతూ, మరెక్కడో మళ్లీ మొదటికొచ్చి నేర్పుగా కథలనంతా వొకటిగా ముడివేసే జానపద ధోరణిలో కీరాగారు నవలను రాస్తారు (చెప్తారు!) రెండు నవలల్లో భారత స్వాతంత్ర్యోద్యమం గురించి రాసిన 75 పేజీలను మినహాయిస్తే మిగిలిన యీ రెండు నవలలు దాదాపు 250 పేజీలలో 'కాలమూ, స్థలమూ' యిదమిద్దంగా చెప్పడం సాధ్యం గాదు. దాదాపు యేడు శతాబ్దాల్లో జరిగిన కథ ముందుకూ, వెనక్కూ, అప్పుడప్పుడూ పక్కకు గూడా జరుగుతూ పాఠకుడ్ని మనదిగాని వొక పాత కాలానికి, మనకు తెలియని వొక పాత లోకానికి తీసుకెళ్తుంది.

– అడపాల సుబ్బారెడ్డి
93468 14601

# జోళదరాశి (గుత్తి) చంద్రశేఖరరెడ్డి గారితో ....



మేరలకు ఆవల, అంటే తెలుగు రాష్ట్రాలుగా ఇప్పుడు మనం చెప్పుకొనే తెలంగాణాంధ్రలకు బయట సగంమంది తెలుగువారున్నారు, వారిని గురించి పట్టించుకొన్నవారే లేరు, అని స.వెం.రమేశ్ అంటుంటారు. ఆ మాటలు నన్ను వెంటాడుతూనే ఉండేవి. రమేశ్‌తో కలిసి అటువంటి బయటి తెలుగుతావులలో కొన్నింటిలో తిరిగినాను. కొందరు బయటి తెలుగువారితో మాట్లాడినాను. వాళ్లతో మాట్లాడుతుంటే ఆవేశంతో మన పిడికిళ్లు బిగుసుకొంటాయి. ఆవేదనతో గుండెలు బరువెక్కుతాయి. అటువంటి మాటామంతులను కొన్నిటిని అమ్మనుడి చదువరులతో పంచుకొన్నాను. ఇది కూడా అట్లాంటిదే మరొకటి. జోళదరాశి (గుత్తి) చంద్రశేఖరరెడ్డిగారితో మాటామంతి ఇది. వీరిని రెండు సందర్భాలలో కదిలించినప్పుడు, వెలికి వచ్చిన మాటలు ఇవి. ఒకసారి రచయిత్రి సింధుమాధురిగారు; మరొకసారి స.వెం.రమేశ్, కొండా లక్ష్మీకాంతరెడ్డిగార్లు కూడా నాతోపాటు ఈ మాటల్ని పంచుకొన్నారు. – అడపాల సుబ్బారెడ్డి

**సుబ్బారెడ్డి : మీ పుట్టుక, చిన్నతనం, చదువు, కుటుంబం ఈ వివరాలను చెప్పండి.**

**జోళద :** ఇప్పటి కర్నాటక, ఒకప్పటి మదరాసు మాగాణంలోని బళ్ళారి జిల్లాలో ఉండే జోళదరాశి అనే పల్లెటూరు మాది. నా పుట్టుక, చిన్నతనం అంతా ఆ ఊరిలోనే. అమ్మపేరు పార్వతమ్మ. నాయనపేరు గుత్తి నారాయణరెడ్డి. నా నాలుగవ ఏటనే మా అమ్మ చనిపోయింది. మా నాయనకు రెండవ ఇల్లాలిగా వచ్చిన లక్ష్మమ్మ నన్ను కన్నతల్లికంటే ఎక్కువగా సాకింది. జోళదరాశి, చాగనూరు, బళ్ళారిలలో నా చదువు పి.యు.సి. వరకూ సాగింది. పై చదువులకోసం మాత్రమే బళ్ళారిని దాటినాను నేను.

**సు : తెలుగువారికి నిజమైన ఎల్లలు ఏమిటి?**

**జో :** ఒక్క తెలుగువారికే కాదు, నాగరిక సమాజంగా ఎదిగిన ఏ భాష వారికైనా వారి నిజమైన ఎల్లలను వెతుక్కోవడం సమస్యే. కానీ మనదేశంలో తెలుగువారిది ప్రత్యేకమైన సమస్య. ఈ సమస్యను సృష్టించుకొనింది తెలుగువాళ్లమే. భాషపేరుతో మాకు ఈ ఎల్లలు కావాలి అని మొదలు పెట్టింది మనమే కదా, మొదలు పెట్టడమే కాదు పోరాటాలు చేసినాము, బలిదానాలు చేసినాము. చివరకు సగంమంది తెలుగువాళ్లు మాత్రమే ఉంటున్న ప్రాంతాన్ని తెలుగు రాష్ట్రం చేసుకొన్నాం. **నిజానికి వింధ్య పర్వతాలకు దిగువ కన్యాకుమారి వరకూ తెలుగువాళ్లు లేని ప్రాంతం ఎక్కడుంది?**

**సు : ఇప్పటి కర్నాటకలో ఎంతమంది తెలుగువాళ్లు ఉండవచ్చు?**

**జో :** ఈ శాతాలూ లెక్కలూ నేను సరిగ్గా చెప్పలేను. ఇప్పటి కర్నాటకలో ప్రతి ముగ్గురిలోనూ ఒకడు తెలుగువాడే అని ఒక అంచనా. ఇది నిజమేనా దీనికి ఆధారాలేమిటి అంటే నేను చెప్పలేను. అయితే ఇక్కడ తెలుగుదనం ఎంతుంది అని చూస్తే, చాలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. అచ్చకన్నడ ప్రాంతాలుగా కన్నడిగులు పిలుచుకొనే మైసూరు, మండ్య ప్రాంతాలలోనే తెలుగు జానపదాలు కోకొల్లలు. తెలుగు చలనచిత్ర ప్రదర్శన జరగని పట్టణాలూ నగరాలూ పదిశాతం కూడా ఉండవు. కోలారు నుంచి బీదరు వరకూ ఉన్న సరిహద్దు జిల్లాలయితే తెలుగువాళ్లతో నిండిపోయి ఉంటాయి.

**సు : ఇప్పటి కర్నాటకలో ఉంటున్న తెలుగువాళ్లకు తెలుగుపైన అభిమానం ఉందంటారా?**

**జో :** అభిమానం ఉందనే నా అభిప్రాయం. ఎవరికైనా అమ్మమీద అమ్మభాషమీద అమ్మ నేలమీద అభిమానం లేకుండా ఎందుకుంటుంది? వీధుల్లోకి వచ్చి జేజేజే అని తెలుగులో అరవకపోవచ్చు. మనసు అట్టడుగు పొరల్లో ఆ అభిమానం గూడు కట్టుకొనే ఉంటుంది. దీనికి ఒక ఉదాహరణ చెప్తాను. ఆమధ్య అంటే కొన్ని నెలల క్రిందట బెంగుళూరులో ఒక తెలుగు కార్యక్రమం జరిగింది. నేను పోతన భాగవతాన్ని కన్నడం చేసిన సందర్భమది. చాగంటి కోటేశ్వరరావుగారు వచ్చి భాగవత ప్రవచనం చేసినారు. మూడు నాలుగు వేలమంది ఆ కార్యక్రమంలో పాల్గొని ఉంటారు. అందులో యువతీయువకులు కూడా చాలామంది ఉన్నారు. తెలుగులో భాగవత ప్రవచనాన్ని వింటున్న వారందరి మొకాలు వెలిగిపోతున్నాయి. ఒక్క మాటను కూడా వదిలిపెట్టకుండా జుర్రుకొని వింటున్నారు. చీమ చిటుక్కుమంటే వినిపించేటంత నిశ్శబ్దం. నేను ఒకరిద్దరు కుర్రవాళ్లని 'ఏమిటి మీరు చాలా ఆనందంగా ఉన్నట్లున్నారే' అని పలుకరించినాను. 'తెలుగు మాటలు వినడం ఆనందం కాదా' అని బదులిచ్చినారు వాళ్లు. ఇదంతా అభిమానం కాదంటారా!

**సు : బెంగుళూరు నగరం సరే. ఇతర ప్రాంతాలలో కూడా తెలుగుపట్ల ఇంతే స్పందన ఉందా? ముఖ్యంగా బళ్ళారిలో?**

**జో :** అభిమానం ఉంది కానీ, స్పందన లేదు. ముఖ్యంగా

డా॥పి. శివరామకృష్ణ (శక్తి)
94414 27977

# తలోదారిలో సాహిత్యం-సమాజం-సంఘాలు-సాధికారిత

నూతన ప్రజాస్వామిక విప్లవం, పీడిత జన విముక్తి, రాజ్యాధికారం, సాహిత్యం- సామాజిక స్పృహ, శాస్త్ర విజ్ఞానాల ఆధునికీకరణ అంటూ 'ఎవరికి తెలియని ఏవో పాటలు పాడే' బుద్ధిజీవులు తమ పాత్రను నిర్వచించుకోవలసిన అవసరం వచ్చింది.

1. పండిట్స్ ట్రైనింగ్‌కు వచ్చిన నాటినుండి రాజమహేంద్రి సాంస్కృతిక వాతావరణంతో నాకు పరిచయం.కానీ జిల్లాలో మన్య ప్రాంతానికి ఉపాధ్యాయుడుగా వెళ్ళిన తరువాత, ఆ గిరిజన పిల్లల మీద మనచదువులు రుద్దటం, నగర వాసులకు ఆ అదోజగత్ సహోదరులమీద ఏమి ఆసక్తి లేకపోగా అవాకులు చెవాకులు వాగడం ...వీటినిగుర్చి అలోచిస్తున్నకొద్దీ, ఆ నగర వాతావరణంలో డొల్లతనం అర్థం కాసాగింది.

2. తెల్లవాళ్ళు ప్రవేశపెట్టిన సార్వత్రిక విద్యకు ఉద్యోగం పరమావధి అయింది. ఆ ఉద్యోగ భద్రత రకరకాల వ్యాపకాలలో మునిగి తేలటానికి భద్రలోకానికి అవకాశమిచ్చింది. పాఠశాల స్థాయి నుండి వక్తృత్వం, వ్యాసరచనలలో తర్ఫీదు, పెరుగుతున్న అక్షరాస్యత, విస్తరిస్తున్న పత్రికారంగం - రచయితలు, సాహిత్యగాళ్ళుగా గుర్తింపు తెచ్చుకునే అవకాశం కలిగించింది. తొండ ముదిరితే ఊసరవెల్లి అయినట్లు శిష్టసాహిత్యం రసానందం వైపు, నవ్యసాహిత్యం పలాయనం వైపు, ఉద్యమ సాహిత్యం ఉన్మాదం వైపు, సామాజిక స్పృహ పిడి వాదంగా వెర్రితలలు వేస్తూ ఎవరి దుకాణం వారిదిగా గుంపులను పెంచుకోసాగాయి.

3. వీరేశలింగం సంఘసంస్కరణ గతచరిత్ర అయింది. తెల్లవాళ్ళు ప్రవేశ పెట్టిన విద్యను,ఉద్యోగాలను ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు తన ఆత్మకథ 'నా జీవితయాత్ర'లో 'ఆ కాలంలో రాజమహేంద్రవరంలో విద్యాసంస్థల గురించి, విద్యావిధానాన్ని గురించి విపులంగా వ్రాస్తాను. ఉత్తరోత్తరా ఈ విద్యావిధానం మన జాతినెట్లా నిర్వీర్యం చేసిందో తెలుసుకోవాలంటే - ఆనాటి మన జాతీయ విద్యావిధానం, దాన్ని ఇంగ్లిష్ వాళ్ళు వచ్చి ధ్వంసం చేసిన విధము, అందువల్ల మనజాతి అవిద్యలో మునిగి పోవడము బాగా అవగాహన చేసు కోవాలి. ఈ నూతన విద్యావిధానానికి దాసుడైన నాబోటి వారి వర్ణన, ఈ విషయంలో మరీ సమంజసంగా ఉంటుందనుకుంటాను. మెకాలే సలహా మీద ఈ దేశంలో ఇంగ్లీష్ చదువు స్థాపించడానికి నిర్ణ యించారు. ఆనాటి పాలకుల విద్యాదర్శం:ఆనాడన్న మాటేమిటి, ఈనాటికి అదే. తమ పరిపాలనకు కావలసిన గుమస్తాలను దుబాషిలను తయారు చెయ్యటమే. ఆ జాతీయ విద్యావిధానపు ఆదర్శం జాతీయమైనది, విశాలమైనది. ఈ నూతనవిద్యకు ఆదర్శం నౌకరీ, ధన సంపాదనా, స్వార్థమూను. ఎప్పుడైతే మిడిల్ స్కూళ్ళ చదువు పూర్తిచేసిన వాళ్ళు, మెట్రికులేషన్ పాసయిన వాళ్ళుకూడా పెద్ద పెద్ద ఉద్యోగస్తులై అమితంగా ధన సంపాదనలో పడ్డారో, అప్పుడే దేశంలో విద్యాదర్శాలు క్షీణించాయి. జనం ఇంగ్లిష్ చదువులకు తియ్య నీటికీ చేపలెక్కినట్లు ఎక్కారు. అప్పట్లో ఈ చదువులలోకి వెళ్లిన వారంతా ఉద్యోగస్తులై ధనార్జన బాగా చేయడం వల్ల దేశస్తుల వ్యామోహం అటు తిరిగింది'. అంటూ దుయ్యబట్టిన తీరును గాని,' నీవేమన్నా కరణానివా మునసబువా కనిస్టేబువా, నీకు దడిచేందుకు' అంటూ ఉద్యోగుల దాష్టికాన్ని ఎత్తిపొడిచిన చిలకమర్తి లేవదీసిన ప్రశ్నలను చర్చించే వారు కరువయ్యారు. చరిత్ర వేత్త రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం, దామెర్ల ఆర్ట్ గాలరీలమీద ఎవరికీ పెద్దగా ఆసక్తి లేదు. నేదునూరి గంగాధరం గారి జానపద సాహిత్యం 'మున్నీరు', 'మిన్నేరు' అద్దేపల్లివారు ప్రచురించారుగాని, వాటిని పట్టించుకునేవారు లేరు. మధిర సుబ్బన్న దీక్షితులు సంప్రదాయంగా చెప్పుకునే కాశి మజిలీ కథలను ప్రచురించి గడించారు. నవభారత గురుకులం, భూపతిపాలెం పాఠశాలలు వి'శిష్ట' విద్యాలయాలుగా వెలుగొందుతుండేవి.

4. మార్క్సిస్ట్ విమర్శకుడు త్రిపురనేని మధుసూదనరావు మాటల్లో 'వెన్నెముక లేని మధ్యతరగతి జీవితం సాహిత్యంలోకి ప్రవేశించింది'. 'తెలుగు సాహిత్యాన్ని జానపదసాహిత్యం అని ముద్దుపేరో మొరటు పేరో పెట్టి విస్మరిస్తున్నారు. తెలుగు సాహిత్యం అంటే అనువాద సాహిత్యమే అని బహుళ ప్రచారం చేస్తున్నారు'. (సాహిత్యంలో వస్తు శిల్పాలు పెర్స్పెక్టివ్ ప్రచురణ 19.పు 117,109.) ఇలా లిఖిత సాహిత్యాన్ని,కళలను రుద్దటాన్ని ప్రపంచవ్యాప్తంగా గమనించే 'క్లబ్ ఆఫ్ రోమ్' ఈ పోకడలను 'టెక్నో ట్రానిక్ ఎత్నోసైడ్' అంటే జంత్రబలంతో జాతుల సృజనాత్మకతమీద చేసే మారణ కాండగా నిరసించింది.

5. అవ్వాకావాలి, బువ్వాకావాలి అంటూ స్వేచ్ఛా కావాలి - భద్రతా కావాలంటూ ఊగిసలాడే మధ్యతరగతి పలాయన వాదులను తెన్నేటి సూరి చెంగిజ్ ఖాన్ నవలలో మన్యం వంటి గోబీ ఎడారులకు పోరాదా అంటూ ఎత్తి పొడిచినా - పాపికొండలలో కొండరెడ్డి తెగను 1943లొ అధ్యయనం చేసిన మానవ శాస్త్రవేత్త హైమెండర్ఫ్ , రెండు గంటల ప్రయాణం దూరంలోఉన్న గిరిజన ప్రాంతాల గూర్చి ఈ నగర వాసుల అజ్ఞానాన్ని, పిరికితనాన్ని దెప్పిపొడిచినా ఈ భద్రలోకానికి చీమకుట్టినట్టన్నా ఉండేదికాదు. అటు మన్యం వైపు చూస్తే అడవుల నరికివేత ముమ్మరంగా సాగుతున్న రోజులవి. గిరిజన ప్రాంతంలో రైతుకూలి సంఘాల సాయుధ దళాలు గిరిజనులను వేధించే కింది స్థాయి అధికారులను మందలిస్తూ, కూలి రేట్లు పెంచుతూ, కలప సారా వ్యాపారులతో ఒప్పందాలు చేసుకుంటూ తమపట్టు కోసం ఎత్తుగడలు వేస్తుండేవి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+May+2019**

* * *